



# మన దునియా

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

సంప్రదించు అవకాశం...

9490056011,9603969335




సంపుటి : 3 | సంచిక : 311 | జూలై 9 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


## హనుమకొండ డిఐఈఓ

# మహా ముదురు..!

### ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ కనిపించటం లేదా...?




**కళ్ళు మూసుకున్నా డిఐఈఓ..!**

**డిఐఈఓ అండతోనే ఫిజిక్స్ వాలా అకాడమీ..!**

**మన దునియా/ హనుమకొండ ప్రతినిధి:**

హనుమకొండ నగరం నడి ఒడ్డున ఫిజిక్స్ వాలా కోచింగ్ సెంటర్ విద్యపిట్ జూనియర్ కళాశాల పేరుతో ఎలాంటి అనుమతి లేకుండా క్లాసుల నిర్వహణ జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా ఉంటున్నారు హనుమకొండ డి ఐ ఈ ఓ ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కళాశాల పై చర్యలు తీసుకోవాలాంటె ఇంటర్ బోర్డు కార్యదర్శి మేడమే తీసుకోవాలీ అంటూ పొంతన లేని సమాధానం చెప్తు, పరోక్షంగా ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజ్ కి కొమ్ముకొస్తున్నారని ప్రచారం జరుగుతోంది జూనియర్ కళాశాల అఫిలియేషన్లు ఇంటర్ బోర్డు కి ఫార్వర్డ్ చేసే సమయంలో ప్రతి జూనియర్ కాలేజీ నుంచి డిఐఈఓ వసూళ్లకు పాల్పడ్డారని అందిన కాడికి దండకుంతున్నారు అనే ప్రచారం కూడా జరుగుతుంది ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలంటే డి ఐ ఈ ఓ నా పరిధిలోకి రాదని ఇంటర్ బోర్డు కార్యదర్శి మాత్రమే ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ పై చర్యలు తీసుకోగలరని దాటవేసే సమాధానాలు చెప్తూ ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజీ కి కొమ్ముకొస్తున్నారని కాదనలేని సత్యంగా కనిపిస్తుందని, ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కళాశాల పై చర్యలు చూసుకునే విషయం లో డి ఐ ఈ ఓ కళ్ళు మూసుకున్నాడానీ, బారి మొత్తంలో డి ఐ ఈ ఓ ముట్ట చెప్పారని ప్రచారం జరుగుతోంది, అంటే ముడుపులే కారణమా అనే చర్చ ఇప్పుడు నగరంలో జోరుగా ప్రచారం జరుగుతోంది, ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజీ యాజమాన్యాలు నిబంధనలను బేఖాతరు చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటున్నాయి. అయినా, వీటిని పర్య వేక్షిం చాల్సిన ఇంటర్మీడియట్ బోర్డు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బోర్డు నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా

- నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఫిజిక్స్ వాలా విద్యపిట్ ప్రైవేటు జూనియర్ కాలేజీ
- ఫిజిక్స్ వాలా అంటే డిఐఈఓ కు అమితమైన ప్రేమ...?
- అనుమతి లేదని చెప్తూనే విద్యపీట్ జూనియర్ కాలేజీకి కొమ్ముకొస్తున్నా డిఐఈఓ
- ఫిజిక్స్ వాలాపై చర్యలు తీసుకోవాలంటే..
- పొంతన లేని సమాధానం చెప్తున్న డిఐఈఓ..?
- ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజీ పై డిఐఈఓ పరిధిలో లేదటా...?
- ఇంటర్ బోర్డు కార్యదర్శి మేడమే చర్యలు తీసుకోవాలటా...?
- కార్యదర్శ్ మేడం హనుమకొండ డి ఐ ఈ ఓ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్...
- అధికారుల అండతోనే ఫిజిక్స్ వాలా విద్యపిట్ నిర్వహణ
- ఇప్పటికైనా ఫిజిక్స్ వాలా విద్యపిట్ పై చర్యలు ఉంటాయో లేదో అధికారులే చెప్పాలి...?
- అఫిలియేషన్లు ఇంటర్ బోర్డు కి పంపే విషయంలో ప్రతి జూనియర్ కాలేజీ నుంచి డిఐఈఓ వసూళ్లకు పాల్పడ్డారని ప్రచారం...?
- ఫిజిక్స్ వాలా విద్యాపీట్ కొమ్ము కాస్తున్నా'ఇంటర్ బోర్డ్'..




**విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆపాలి..!**
**అధికారుల అండదండాలు బయటపెట్టాలి..!**

## మమతా బెనర్జీ పార్టీకి ఈడీ షాక్: రూ.440 కోట్ల నిధులు ఫ్రీజ్

**పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాల్లోని డబ్బులు ఫ్రీజ్**

**కేర్‌వెల్ ఏవియేషన్ గ్రూప్‌తో లావాదేవీలపై దర్యాప్తు**

**పార్టీ నిధులతో విమానం, హెలికాప్టర్ కొని లీజుకు తీసుకున్నట్లు ఆరోపణలు**

పశ్చిమ బెంగాల్ అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గట్టి షాక్ ఇచ్చింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద

(మిగతా 2వ పేజీలో..)



## ఇరాన్ నన్ను హత్య చేయాలని చూస్తోంది: ట్రంప్ సంచలన ఆరోపణలు


**ఇరాన్ మొదటి టార్గెట్ తానేనన్న ట్రంప్**

**47 ఏళ్లుగా ఇరాన్ వైఖరి మారలేదన్న అమెరికా అధ్యక్షుడు**

**ప్రస్తుత నాయకత్వం కాస్త హేతుబద్ధంగా ఉందని వ్యాఖ్య**

**ఇరాన్‌పై మళ్లీ దాడులు చేస్తామని హెచ్చరిక**

**చర్చలు జరిపి సమయం వృథా అని వ్యాఖ్య**




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ తనను హత్య చేసేందుకు కుట్ర పన్నే అవకాశం ఉందని, తాను

(మిగతా 2వ పేజీలో..)

## ముఖ్యమంత్రికి రైతుల కంటే రాజకీయమే ముఖ్యమా? కేటీఆర్

**మన దునియా,హైదరాబాద్:జులై 08**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతు ముఖ్యమా? రాజకీయం ముఖ్యమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మేడిగడ్డ వద్ద వృథాగా లక్షల క్యూసెక్కులు పోతున్నాయని, నీళ్లు లేక రైతులు కన్నీళ్లు పెడుతుంటే.. నీటిని వృథా చేస్తారా అని నిలదీశారు. నిర్లక్ష్యం వహించి.. కాంగ్రెస్ సర్కార్ తమాషా చూస్తున్నదని, అన్నదాత అల్లాడుతుంటే ప్రభుత్వానికి పాపం అనిపించట్లేదా అని మండిపడ్డారు. గోదావరి జలాలను ఎత్తిపోసి.. రైతు గోస తీర్చాలనే సోయి లేదా? కేసీఆర్ మీద కక్షతో

(మిగతా 2వ పేజీలో..)



## 'మీరు ఇవ్వలేదు.. మేమే కొట్లాడి తెచ్చుకున్నాం'.. కిషన్ రెడ్డిపై భట్టి ఫైర్

**తాడిచెర్ల-2పై భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు**

**కొత్త కేటాయింపు కాదన్న డిప్యూటీ సీఎం**

**2013లోనే యూపీఏ సింగరేణికి కేటాయించిందని వెల్లడి**

**మైనింగ్ లీజు అనుమతులు ఆలస్యమయ్యాయని విమర్శ**

**అన్ని సింగరేణి గనులు సంస్థకే ఇవ్వాలని డిమాండ్**

తెలంగాణలో తాడిచెర్ల-2 కోల్ బ్లాక్ అంశం రాజకీయంగా వేడెక్కింది. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వేలం లేకుండానే ఈ బొగ్గు గనిని సింగరేణికి కేటాయించిందన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## ముఖ్యమంత్రికి రైతుల కంటే రాజకీయమే ముఖ్యమా? కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

రైతన్నలకు శిక్ష వేయడం తగునా అన్నారు. మీ పగ ప్రతిపక్షం మీద తీర్చుకోండి అంతే కానీ రైతన్నలను ఆగం చేయవద్దన్నారు.

**కాళేశ్వరమే ప్రాణేశ్వరం:**

ఎల్ నినో పడగ విప్పుతుంటే..ముప్పు ముంచుకొస్తుంటే ఇంకా రాక్షస రాజకీయ క్రీడలు ఆడుతూ కూర్చుంటారా? అని ప్రశ్నించారు. లోటు వర్షపాతంతో నాట్లు పడట్లేదని విత్తనాలు వేయట్లేదన్నారు. పంటలు సాగుచేసే పరిస్థితి లేని ప్రభుత్వమేమో ఏమీ పట్టించుకోకుండా దున్నపోతు మీద వానపడ్డట్టే వ్యవహరిస్తున్నదని విమర్శించారు. ఇంకెన్నాళ్లు కాళేశ్వరం మీద దుష్ప్రచారాలు చేస్తూ కాలక్షేపం చేస్తారన్నారు. కాళేశ్వరంలో నిండుగా నీళ్లు పారుతున్నా మీ పొలాలను ఎండబెతున్న కాంగ్రెస్ కర్కశ పాలన తీరును రైతులు ప్రశ్నించాలన్నారు. ఎక్కడా చుక్కనీళ్లు లేని కాలంలోనూ.. కాళేశ్వరమే ప్రాణేశ్వరమై కాపాడుతుందని అర్థం చేసుకోవాలన్నారు.

## 'మీరు ఇవ్వలేదు.. మేమే కొట్లాడి తెచ్చుకున్నాం'.. కిషన్ రెడ్డిపై భట్టి ఫైర్

గట్టి కౌంటర్ ఇచ్చారు. ఇది కొత్త కేటాయింపు కాదని, రాష్ట్ర ప్రభుత్వం పోరాడి అనుమతులు తెచ్చుకుందని పేర్కొన్నారు.మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క.. తాడిచెర్ల–2 బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం సంతోషకరమేనని చెప్పారు. అయితే ఈ విషయంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వాస్తవాలను దాస్తున్నారని ఆరోపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.తాడిచెర్ల–2 బొగ్గు గనిని 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని భట్టి తెలిపారు. అలాంటప్పుడు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కొత్తగా కేటాయించింది ఏంటని ప్రశ్నించారు. బ్లాక్ కేటాయించినప్పటికీ మైనింగ్ లీజుకు అవసరమైన అనుమతులు మాత్రం ఇవ్వలేదని చెప్పారు.కొత్త చట్టం ప్రకారం తాడిచెర్ల–2ను సింగరేణికి ఇవ్వబోమని కేంద్రం చెప్పిందన్నారు. అయితే ఆ చట్టం అమల్లోకి రాకముందే ఈ బ్లాక్ సింగరేణికి కేటాయించిన విషయాన్ని తాము ప్రధాని, కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పోరాడటంతో చివరకు అనుమతులు వచ్చాయని చెప్పారు. ఇప్పటికైనా అనుమతులు ఇచ్చినందుకు కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణపై నిజంగా బీజేపీకి ప్రేమ ఉంటే సింగరేణి పరిధిలో ఉన్న అన్ని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని భట్టి డిమాండ్ చేశారు. అదే తెలంగాణ ప్రయోజనాలను కాపాడే నిర్ణయమవుతుందని అన్నారు.

## మమతా బెనర్జీ పార్టీకి ఈడీ షాక్: రూ.440 కోట్ల నిధులు ఫ్రీజ్

ఆ పార్టీకి చెందిన మూడు బ్యాంకు ఖాతాలను ఈడీ అధికారులు స్తంభింపజేశారు. ఈ ఖాతాల్లో సుమారు రూ.440.42 కోట్ల నిధులు ఉన్నట్లు బుధవారం అధికారులు వెల్లడించారు.ఏవియేషన్ రంగానికి చెందిన 'కేర్‌వెల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్'కు సంబంధించి జరుగుతున్న అనుమానాస్పద ఆర్థిక లావాదేవీలపై ఈడీ సుదీర్ఘ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసు విచారణలో భాగంగా ఢిల్లీ–ఎన్‌సీఆర్, కోల్‌కతా పరిసర ప్రాంతాల్లోని ఐదు చోట్లో సోదాలు నిర్వహించిన అనంతరం ఈడీ ఈ నిర్ణయం తీసుకుంది.ఈడీ ప్రాథమిక దర్యాప్తు వివరాలు ప్రకారం, ఏప్రిల్ 2023 నుంచి జూన్ 2026 మధ్య కాలంలో టీఎంసీకి చెందిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఖాతాల నుంచి సుమారు రూ.160 కోట్లను కేర్‌వెల్ ఏవియేషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, దాని అనుబంధ సంస్థలకు బదిలీ చేశారు. ఆ తర్వాత రూ.82.96 కోట్లను మరో కంపెనీకి మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నిధులతో రూ.112 కోట్ల వ్యయంతో ఒక ఎంబ్రేయర్ లీగసీ 600 విమానం, ఒక అగస్టా 109 ఎస్‌పీ హెలికాప్టర్‌ను కొనుగోలు చేసినట్లు తేలింది. వీటిని తిరిగి అధిక ధరకు టీఎంసీకే లీజుకు ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ లావాదేవీల తీరు అత్యంత అనుమానాస్పదంగా ఉందని, అసలు లబ్ధిదారులను గుర్తించకుండా నిధుల మళ్లింపును దాచిపెట్టేందుకే ఈ వ్యూహాన్ని అనుసరించినట్లు అధికారులు భావిస్తున్నారు. హెలికాప్టర్ కొనుగోలుకు విదేశీ నిధులు ఏమైనా వినియోగించారా అనే కోణంలోనూ దర్యాప్తు సాగుతోంది. ఇటీవల ఎన్నికల్లో ఎదురైన పరాజయాలతో అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న టీఎంసీకి, ఈ తాజా పరిణామం మరింత ఇబ్బందికరంగా మారింది. ఈ నిధుల మూలాలపై ఆ పార్టీకి చెందిన రెబల్ ఎమ్మెల్యేలు గతంలోనే పశ్చిమ బెంగాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం.



## ఇరాన్ నన్ను హత్య చేయాలని చూస్తోంది: ట్రంప్ సంచలన ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

వారి 'నంబర్–1 టార్గెట్'నని అన్నారు. అంకారాలో జరుగుతున్న నాటో సదస్సు సందర్భంగా మీడియాతో మాట్లాడిన ట్రంప్.. ఇరాన్ నాయకత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. గత 47 ఏళ్లుగా ఇరాన్ అదే విధమైన వైఖరిని కొనసాగిస్తోందన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న నాయకత్వం గతంతో పోలిస్తే కొంత హేతుబద్ధంగా వ్యవహరిస్తోందని వ్యాఖ్యానించారు.ఇరాన్‌తో కొనసాగుతున్న చర్చలు ఇక ప్రయోజనం లేవని ట్రంప్ స్పష్టం చేశారు. "ఈ రాత్రే ఇరాన్‌పై మళ్లీ తీవ్ర దాడులు చేస్తాం. వారు రోజూ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నారు" అని హెచ్చరించారు. కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిపోయిందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. చర్చలు కొనసాగించాలని చర్చల బృందం భావిస్తే కొనసాగించవచ్చుని, కానీ వాటిపై తనకు నమ్మకం లేదన్నారు. మరోవైపు, అమెరికా బుధవారం జరిపిన వైమానిక దాడుల్లో తమ సైన్యానికి చెందిన ఎనిమిది మంది సైనికులు మరణించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా వెల్లడించింది. దక్షిణ ఇరాన్‌లోని బందర్ అబ్బాస్, బుషెహర్ ప్రాంతాల్లో ఈ దాడులు జరిగాయని పేర్కొంది. అమెరికా ఏకపక్ష దాడులతో ఒప్పంద నిబంధనలను ఉల్లంఘించిందని ఇరాన్ విదేశాంగ శాఖ ఆరోపించింది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## హనుమకొండ డిఐఈఓ మహా ముదురు..!

(మొదటి పేజీ తరువాయి)

అడ్మిషన్లను పూర్తి చేసి, తరగతులను కూడా నిర్వహిస్తుండటం గమనార్హం. అనుమతి లేని "ఫిజిక్స్ వాలా విద్యపిట్ " జూనియర్ కాలేజీల్లో చేరిన విద్యార్థులు భవిష్య త్తులో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటారోననే ఆందోళన తల్లిదండ్రుల్లో వ్యక్తమవుతోంది. చర్యలు తీసుకోవాల్సిన "డిఐఈఓ" ఫిజిక్స్ వాలా అకాడమీ విద్యాపీట్ జూనియర్ కాలేజీకి కొమ్ముకస్తుఉండటం కోస మెరుపు చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాల్సిందే...?



# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షల విధానములో మార్పులు!

**మన దునియా,హైదరాబాద్:జులై 08**

ప్రాక్టికల్స్ పరీక్షల విధానములో ఇంటర్ బోర్డు కీలక మార్పులు చేసింది,ఇప్పటివరకు కేవలం సెకండ్ ఇయర్ లో మాత్రమే నిర్వహించే ప్రాక్టికల్స్ విధానానికి స్వస్తి పలికి ఇకపై ఫస్ట్ ఇయర్,సెకండ్ ఇయర్ లోను ప్రాక్టికల్స్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి ఒక అధికారి క సర్క్యులర్‌ను విడుదల చేసింది. నూతన విధానం ప్రకారం రెండు సంవ త్సరాల్లోనూ బోర్డు నియమించే ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్ల పర్యవేక్షణలోనే ఈ పరీక్షలు జరగనున్నాయి. సైన్స్ సబ్జెక్టుల థియరీ పరీక్షలు యథాతథం గా 60 మార్కులకే ఉంటాయి. అయితే, ప్రాక్టికల్స్ విధానాన్ని పునర్వ్యవస్థీకరించి ప్రథమ సంవత్సరానికి 15 మార్కులు, ద్వితీ య సంవత్సరానికి 15 మార్కుల చొప్పున కేటాయించారు. ఇంటర్ మొదటి సంవత్సరం సైన్స్ ప్రాక్టికల్ పరీక్షను 1 గంట 30 నిమిషాల వ్యవధిలో నిర్వహించ నున్నారు. వీటికి సంబంధించిన ప్రాక్టికల్ సిలబస్, మోడల్ క్వశ్చన్ పేపర్లు, నెలవారీ షెడ్యూల్‌తో కూడిన ల్యాబ్ మాన్యువల్స్‌ను బోర్డు ఇప్పటికే తన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది.ఈ నూతన విద్యా విధానాన్ని పక్కాగా అమలు చేయాలని రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల కు ఇంటర్ బోర్డు స్పష్టమైన ఆదేశాలు జారీ



చేసింది. వార్షిక అకాడమిక్ ప్లాన్ ప్రకారం... రెగ్యులర్‌గా ప్రాక్టికల్ తరగతులు నిర్వహిం చాలని, పరీక్షల నాటికి విద్యార్థులు అన్ని ప్రయోగాలు పూర్తి చేసేలా చూడాలని పేర్కొంది. విద్యార్థులు తప్పనిసరిగా సర్టిఫైడ్ ప్రాక్టికల్ రికార్డ్ బుక్‌ను పరీక్ష సమయంలో సమర్పించాల్సి ఉం టుందని, ల్యాబ్‌లలో భద్రతా ప్రమాణాలు పాటించడంతో పాటు మార్కులను ఎప్పటిక ప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించింది. పరీక్షల్లో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారులు ఈ ప్రక్రియను పర్యవేక్షించ నున్నారు.

# పవన్ కళ్యాణ్ వీరాభిమాని జన్యు పరమైన వ్యాధితో మృతి!

**మన దునియా,హన్మకొండ జిల్లా:జులై 08**

హన్మకొండకు చెందిన పవన్ కళ్యాణ్ వీరాభి మాని నిరంజన్(17) మరణం పట్టణంలో తీవ్ర విషాదం నింపింది అరుదైన జన్యుపర మైన వ్యాధితో చిన్న ప్పటి నుంచే పోరాడు తున్న నిరంజన్ తన అభిమాన హీరో పవన్ కళ్యాణ్ ను ఒక్కసారి కలవాలన్న కోరికను ఇటీవల నెరవేర్చుకున్నాడు గత కొంతకాలంగా అరుదైన జన్యు సంబంధిత వ్యాధి, కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న నిరంజన్.. ఆరోగ్యం మరింత క్షీణించడంతో హనుమకొండలోని హనుమాన్ నగర్‌లోని తన నివాసంలో ఈరోజు ఉదయం కన్నుమూశాడు.వ్యాధి కారణంగా చిన్న వయ సు నుంచే మంచానికే పరిమితమైన నిరంజ న్‌ను స్థానికులు, కుటుంబ సభ్యులు ఎంతో ప్రేమగాచోటా గబ్బర్ సింగ్' అని పిలుచుకునేవారు శారీరక వైకల్యం ఉన్నప్పటికీ పవన్ కల్యాణ్ అంటే అతనికి విపరీతమైన అభిమానం. తన అభిమాన హీరోను జీవితంలో ఒక్కసారైె నా చూడాలనేది నిరంజన్ చివరి కోరిక. ఈ విషయాన్ని రాధా మనోహర్ దాస్ సహా.. పలువురు జనసేన కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు.తన అభిమాని పరిస్థితిని తెలుసుకుని చలించి పోయిన పవన్ కళ్యాణ్..గత నెల హనుమ కొండలోని నిరంజన్ నివాసానికి స్వయంగా వెళ్లి పరామర్శించారు. మంచానికే పరిమిత మైన



నిరంజన్ పక్కన కూర్చుని అతడిని ఆత్మీయంగా హత్తుకు ని ధైర్యం చెప్పారు. నిరంజన్ గతంలో తన సినిమాల పాటలకు మంచం పైనే పడుకుని వేసిన డాన్స్ వీడియో లను చూసి ఎంతో మురిసిపోయారు. ఇద్దరం కలిసి ూ+-2 సినిమా చూద్దామని.. అందుకోసం ప్రత్యేకం గా సినిమా స్పెషల్ షో వేయిస్తానని పవన్ మాట ఇచ్చారు. ఈ సందర్భంగా నిరంజన్ కుటుంబా నికి పవన్ కల్యాణ్ రూ. 1 లక్ష నగదు సాయాన్ని అందిం చారు. అంతేకాకుండా, నిరంజన్ డైరీలో 'విత్ లవ్ టు డియర్ నిరంజన్' అని ఒక హృదయపూర్వకమైన సందేశాన్ని రాసి అతనికి చిరస్మరణీయ మైన బహుమతిగా ఇచ్చారు.

## కుంటపల్లి గ్రామంలో సర్ ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**సంగెం మన దునియా జులై 08**

సంగెం మండలం కుంటపల్లి గ్రామంలో బూత్ నెంబర్ 216,217 లలో జరుగుతున్న సర్ ప్రక్రియను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు పరిశీలించారు. ఈ సందర్భంగా సందర్భంగా బూత్ స్థాయి ఏజెంట్లు, పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహణ, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియ గురించి తెలుసుకున్నారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా బూత్ స్థాయి ఏజెంట్లు నమోదు చేయాలని,ఎవరికీ ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే దిశగా అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.



## పశ్చిమబెంగాల్లో కామాంధుడు హతం!

**మన దునియా,హైదరాబాద్:జులై 08**



పశ్చిమ బెంగాల్‌లో సంచలనం సృష్టించిన 11 ఏళ్ల బాలికపై అత్యాచారం, హత్య కేసులో ప్రధాన నిందితుడు ప్రభాస్ మండల్ మంగళ వారం రాత్రి పోలీసు ఎన్‌కౌం టర్‌లో మరణించాడు. సంఘటనా స్థలాన్ని సీన్ రీ- కన్ స్ట్రక్షన్ ప్రక్రియలో నిందితుడు పోలీసుల నుంచి తప్పించుకునేం దుకు ప్రయత్నించడం తో ఈ ఘటన జరిగిన ట్లు అధికారులు వెల్లడించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి సుమారు 12:45 గంటల సమ యంలో నిందితుడు ప్రభాస్ మండల్‌ను సంఘటనా స్థలానికి తీసుకెళ్లారు. కేసు దర్యాప్తులో భాగంగా ఘటన జరిగిన విధా నాన్ని పరిశీలించే ప్రక్రియ చేపట్టారు. ఈ సమయంలో నిందితుడు పోలీసుపై ప్రతిఘటించి పోలీస్ సిబ్బంది వద్ద ఉన్న ఆయుధాన్ని లాక్కొని అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్న నిందితుడు పోలీసు బృందంపై కాల్పులు జరిపాడు. దీంతో ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరిపినట్లు వెల్లడించారు. ఈ కాల్పుల్లో ప్రభాస్ మండల్ తీవ్రంగా గాయపడగా, వెంటనే ఆసుపత్రికి తరలించా రు. గాయాలతో ఆసుపత్రికి తరలించిన నిందితుడిని వైద్యులు చికిత్స అందించినప్ప టికీ ప్రాణాలు కాపాడలేకపోయారు. ఆసుపత్రిలోనే అతను మరణించినట్లు వైద్యు లు ధృవీకరించారు. ఘటనపై పోలీసులు పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. నిందితుడు ఎలా ఆయుధాన్ని లాక్కున్నాడు, ఘటన జరిగిన పరిస్థితులు ఏమిటి అనే అంశాలపై విచారణ కొనసాగు తోంది. అధికారిక దర్యాప్తు అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి!

**మన దునియా,హైదరాబాద్:జులై 08**




ప్రజలే తమ కుటుంబ మని భావించి వారి సంక్షేమమే పరమా వదిగా జీవితాంతం కృషి చేసిన మహోన్నత ప్రజా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి,అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జూలై 8న వైయస్ జయంతిని పురస్క రించుకొని ఆయనను స్మరించుకున్నారు. నిరుపేదలు, రైతులు, మహిళలు, విద్యార్థు లు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా వైయస్ అమలు చేసిన సంక్షేమ కార్య క్రమాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచా యని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఉమ్మడి రాష్ట్ర ముఖ్య మంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశే ఖర రెడ్డి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహానేతకు ఘనంగా నివాళుల ర్పించారు. రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్య సేవల విస్తరణ, విద్యా ప్రోత్సాహం, సామాజి క న్యాయం వంటి రంగాల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు చిరస్థాయిగా నిలిచి పోయాయని పేర్కొన్నారు. ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి, ఆశయాలు, ప్రజాసేవ పట్ల ఆయన అంకిత భావం, మానవతా దృక్పథం నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

## ఫామ్ హౌస్ కు యాక్ట్ వర్తించదా

**మందమర్రి మండల తహసిల్దార్ పి సతీష్ కుమార్ కు వినతి పత్రం సమర్పణ**

**మన దునియా, జులై 08,మంచిర్యాల జిల్లా**

మందమర్రి శివారు మున్సిపాలిటీ పరిధిలోని సీలింగ్ పట్టా భూమి సర్వేనెంబర్ 347/2, మూడు ఎకరాల 20 గుంటల ఫామ్ హౌస్ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా,1/70 యాక్ట్ అమల్లో ఉన్నప్పటికీ నిర్మాణం జరుగుతుందనీ,ఇట్టి భూ యజమాని బూనేని రాజు సన్ అఫ్ భూమయ్య అట్టి భూమిని ఇతర కమ్యూనిటీ వ్యక్తి కి విక్రయించాడని ఆ వ్యక్తి ఆ భూమిలో ఫామ్ హౌస్ నిర్మిస్తున్నారని అట్టి సీలింగ్ పట్టను రద్దుచేసి భూమిని స్వాధీన పరుచుకుని మందమర్రి పట్టణ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించవలసిందిగా కోరమన్నారు బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు గాజుల శంకర్, ఉపాధ్యక్షులు ఎండి మతిన్ ఖాన్, బెల్లంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గోమాస బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

**మన దునియా, జులై 08,మంచిర్యాల జిల్లా**

తెలుగు సంస్కృతి సాహిత్య సేవా ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ, తెలంగాణ సంస్కృతి సాహిత బుక్ అఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మాచవరం గౌరీశంకర్, బట్టు శ్రీనివాస్ రావు లు బుధవారం ప్రకటనలో తెలిపారు. సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషిచేసిన వారికి జాతీయ నవ స్ఫూర్తి, నవ కీర్తి, మహానంది, స్వర్ణనంది, స్వర్ణ కంకణం, ఐరావతం, కామదేనువు, మయూరి, లైఫ్ టైం అచీవ్మెంట్, లెజెండరీ పురస్కా రాలతో సత్కరించి, వారి సేవలను అభినందిస్తూ, వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. అర్చకులు, జర్నలిస్టులు






సామాజిక సేవకులు, ఆధ్యాత్మికం, రంజువావిద్యం, సాహిత్యం, రచన, కవులు, కళాకారులు, సంగీతం, నృత్యం, భరతనాట్యం, కూచిపూడి, కోలాటం, చిత్రలేఖనం, శిల్పం, నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం, ముఖాభినయం, హరికథ, బుర్రకథ, ఒగ్గు కథ, రంగస్థల కళాకారులు, జ్యోతిష్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, వాస్తు, యోగ, డోలక్ హార్మోనియం, భజన కళా సామాజిక సేవ, క్రీడలు, షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖులకు గౌరవ డాక్టరేట్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 18, 2026 లోపు తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. హైదరాబాద్ లోని నాంపల్లిలో గల ద సిటీ పార్క్ హోటల్లో ఆగస్టు 23, 2026న నిర్వహించు కార్యక్రమంలో వారిని జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9985275385, సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## జమ్మూ కాశ్మీర్ లో ఎన్ కౌంటర్!

**ఉగ్రవాది జాకీర్ అహ్మద్ హతం!**

**మన దునియా,హైదరాబాద్:జులై 08**



జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాదుల ఏరివేతకు ఆపరేషన్ చేపట్టిన భద్రత బలగాలు భారీ విజయం సాధించా యి, సోఫియాన్ లోని ఓ పండ్ల తోటలో నక్కి ఉన్న ఉగ్రవాదుల్లో ఒకరిని ఈరోజు హతమార్చాయి. ఉగ్రవాదులు నడుచు కుంటూ వెళ్తున్న దృశ్యాలు ఇటీవల నిఘా కెమెరాల్లో రికార్డయ్యాయి. దాంతో జమ్మూకశ్మీర్ పోలీసులు, ఆర్మీ, సీఆర్పీఎఫ్ దళాలు జూలై న సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఉగ్రవాదులు నక్కిన ప్రాంతాన్ని నలుమూల ల మూడు రోజుల నుంచి తోటలో దిగ్బంధించి వేట మొదలుపెట్టాయి. దాదాపు ఐదు రోజులుగా కొనసాగు తున్న ఈ ఆపరేషన్లో బుధవారం ఎన్కౌంటర్ చోటుచేసుకుంది. భద్రతా బలగాలను గమనించిన ఉగ్రవాదు లు కాల్పులు జరిపా రు. దీంతో సిబ్బంది ఎదురుకాల్పులు జరిపినట్లు అధికారు లు వెల్లడించారు. అనంతరం ఘటనా స్థలంలో ఓ ఉగ్రవాది మృతదేహాన్ని గుర్తించారు. అతడిని జాకిర్ అహ్మద్ ఘనీగా తేల్చారు. అతడితో పాటు ఉన్న మరో ఉగ్రవాది లతీఫ్ భట్ కోసం భద్రతా బల గాలు గాలిస్తున్నాయి. అతడు బయటకు వెళ్లకుండా తోట చుట్టూ విక్టర్ ఫోర్స్ దళాలు మోహరించి నట్లు అధికారులు తెలిపారు. కుల్గామ్కు చెందిన జాకిర్ ఘనీ కొన్నేళ్లుగా లష్కరే తయ్యిబా ముఠాలో కీలకంగా పనిచేస్తున్నాడు. గతంలో భద్రతా సిబ్బందిపై దాడులు, పౌరుల హత్యల కేసు ల్లో కీలక నిందితుడిగా ఉన్నాడు.

## పారదర్శకంగా డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు

**మండల తహసిల్దార్ సతీష్ కుమార్**

**మన దునియా, , జూలై 8,మంచిర్యాల జిల్లా**

డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించామని మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంపిక చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను సాకారం చేసే లక్ష్యంతో అమలు చేస్తున్న డబుల్ బెడ్రూం గృహ పథకంలో సొంత ఇల్లు లేని అర్హులకే ఇళ్లను కేటాయించామని పేర్కొన్నారు. కేటాయింపుల్లో ఎవరైనా అనర్హులు ఉన్నట్లు ఎవరికైనా సమాచారం ఉంటే సంబంధిత ఆధారాలతో మండల తహసిల్దార్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు కానీ, దరఖాస్తు కానీ సమర్పించాలని సూచించారు. అలాంటి ఫిర్యాదులపై సమగ్ర విచారణ చేపట్టి అనర్హులుగా తేలితే వారి పేర్లను జాబితా నుంచి తొలగించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. డబుల్ బెడ్రూం ఇల్లు ఇప్పిస్తామని చెప్పి కొందరు ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చేసే అవకాశం ఉందని హెచ్చరించిన తహసిల్దార్, అలాంటి వ్యక్తుల మాటలను నమ్మి ఎవరికీ డబ్బులు ఇవ్వవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కేటాయింపుకు సంబంధించి ఏవైనా సందేహాలు కానీ ఫిర్యాదులు ఉంటే నేరుగా తహసిల్దార్ కార్యాలయాన్ని కానీ, మున్సిపల్ కార్యాలయంలో కానీ సంప్రదించాలని సూచించారు.




# సింగరేణి సంస్థకు తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు!

**సీఎం రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కృషి ఫలితం**

**మన దునియా,హైదరాబాద్:జులై 08**



తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత సింగరేణి సంస్థ మనుగడ, అభివృద్ధి కోసం చేసిన నిర్వి రామ కృషి ఫలించిం ది. సింగరేణి సంస్థకు ఊపిరిపోసేలా తాడిచర్ల-2' బొగ్గు బ్లాక్ను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ కేటాయింపు పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమం త్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తీవ్రహర్షం వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ,కలిసి కేంద్రంపై తెచ్చిన ఒత్తిడి వల్లే ఈ విజ యం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఈ బ్లాక్ కేటాయింపు నకు అంగీకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆయన ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు.గనుల సాధనకై ప్రజా ప్రభుత్వ నిరంతర పోరాటం తాడిచర్ల-2 బ్లాక్ను సింగరేణికి కేటాయించాలని కోరుతూ తాము చేసిన సుదీర్ఘ ప్రయ త్నాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. మార్చి 2024లో న్యూఢిల్లీలో అప్పటి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి విజ్ఞప్తి చేశామని, ఆ తర్వాత హైదరాబాద్ వేదికగా జరిగిన బొగ్గు బ్లాక్ల వేలంలో ప్రస్తుత కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మరోసారి వివరిం చామని తెలిపారు. అనంతరం నవంబరు 2024లో, అలాగే ఇటీవలి మే నెల ఢిల్లీ పర్యటనలో కూడా కేంద్ర బొగ్గు శాఖపై ఒత్తిడి తెచ్చామన్నా రు. మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధాని మోదీని కలిసి తాడిచర్లతో పాటు ఇతర బొగ్గు బ్లాక్లను సింగరేణికి ఇవ్వాలని కోరారన్నారు. గత ప్రభుత్వ హయాంలో మూలనపడిన ఒడిశా 'నైనీ' బొగ్గు బ్లాక్కు ప్రత్యేక చొరవతో అన్ని అనుమతులు సాధించి, ఉత్పత్తి ప్రారంభించామని, ఇప్పుడు తాడిచర్ల-2 సాధించడమే తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని స్పష్టం చేశారు.సింగరేణికి వరంగా మారనున్న తాడిచర్ల- 2 గని,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న తాడిచర్ల ఓపెన్ కాస్టు-2 గని సింగరేణి భవిష్యత్తుకు ఒక వరంగా మారనుంది. ఈ గనిలో మొత్తం 434.14 మిలియన్ టన్నుల నిల్వలు ఉండగా, అందులో దాదాపు 340 మిలియన్ టన్నుల మేలైన 'జీ-9' రకం బొగ్గును వెలికితీసే అవకాశం ఉంది. ఇక్కడి నుండి ఏడాదికి 10 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలనే ప్రణాళికలతో సింగరేణి సంస్థకు మరో 40 సంవత్సరాల పాటు నిరంతరాయం గా మైనింగ్ చేసుకునే వెసులుబాటు కలుగుతుంది. ఇది సింగరేణి వార్షిక లక్ష్యమైన 100 మిలియన్ టన్నుల ఉత్పత్తిని చేరుకోవడా నికి ఎంతగానో దోహదపడుతుంది. ఈ కొత్త ప్రాజెక్ట్ ద్వారా స్థానికంగా ప్రత్యక్షం గా , పరోక్షంగా సుమారు 3,000 మందికి పైగా నిరు ద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

# వర్తక వ్యాపారస్తులతో సీఐ రమేష్ అవగాహన సదస్సు

**"నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు మూడో కన్ను**

**మన దునియా, జులై 08,మంచిర్యాల జిల్లా**



పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు వ్యాపారస్తుల భద్రతే ధ్యేయంగా మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) రమేష్, సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) నరేష్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం రోడ్డు పక్కన గల దుకాణదారులతో, వ్యాపారస్తులతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార సముదాయాలు, ముఖ్య కూడళ్ల వద్ద సీసీ (సీసీ) కెమెరాల ఏర్పాటు వాటి ప్రాధాన్యతపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో మందమర్రి సిఐ రమేష్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల అదుపునకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్క వ్యాపారస్తుడు తమ దుకాణాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఉండడం వల్ల దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు భయపడతారని, తద్వారా నేరాలు చాలా వరకు తగ్గుముఖం పడతాయని తెలిపారు. ఏదైనా దురదృష్టవశాత్తూ నేరం లేదా దొంగతనం జరిగితే, నిందితులను త్వరగా గుర్తించడానికి కేసులను వేగంగా ఛేదించడానికి ఈ సీసీ ఫుటేజ్ పోలీసులకు "మూడో కన్ను" లాగా ఉపయోగపడుతుందని వివరించారు. రాత్రి సమయాల్లోనూ, అలాగే రద్దీగా ఉండే వేళల్లోనూ షాపుల వద్ద నిఘా ఉంచడం ద్వారా వ్యాపారస్తులకు, వారి సొమ్ముకు పూర్తి రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. కెమెరాలను అమర్చేటప్పుడు ఒక కెమెరా దుకాణం లోపలి భాగాన్ని, మరొక కెమెరా రోడ్డుపై వెళ్లే వాహనాలు, వ్యక్తులు స్పష్టంగా కనిపించేలా బయటి వైపునకు అమర్చాలని సూచించారు. ఈ సదస్సులో మందమర్రి పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక రోడ్డు పక్కన వ్యాపారం నిర్వహించుకునే దుకాణదా రులు, వ్యాపార సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పోలీసుల పిలుపునకు సానుకూలంగా స్పందించిన వ్యాపారస్తులు, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తమ వంతు సహకారంగా త్వరలోనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటామని పోలీస్ అధికారులకు హామీ ఇచ్చారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# జన్నారం అభివృద్ధికి కీలక డిమాండ్.. రోడ్డు విస్తరణ, డివైడర్లు, సెంటర్ లైటింగ్ వెంటనే ఏర్పాటు చేయాలి: సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పేరం శ్రీనివాస్

**ఖానాపూర్ ఆర్సి మన దునియా,జన్నారం;జూలై 8:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారిని తక్షణమే విస్తరించాలని, ప్రమాదాల నివారణకు డివైడర్లు ఏర్పాటు చేయడంతో పాటు రాత్రి వేళల్లో ప్రజలకు సౌకర్యంగా ఉండేలా సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పేరం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల కేంద్రంలో రోజురోజుకూ వాహనాల రాకపోకలు పెరుగుతున్న నేపథ్యంలో రోడ్డు విస్తరణ అత్యవసరమైందన్నారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు డివైడర్ల ఏర్పాటు కీలకమని పేర్కొన్నారు. అలాగే రాత్రి సమయంలో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రధాన రహదారిపై సెంటర్ లైటింగ్ ఏర్పాటు




చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత, మండల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ ప్రత్యేక ఓటరు సవరణ ప్రక్రియలో ప్రతి అర్హుడికి సహకారం అందిద్దాం





**కవ్వాల్ సర్పంచ్ సక్రు నాయక్, ఉప సర్పంచ్ నల్ల తీగల విష్ణు**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; జూలై 08:**

భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో అవగాహన లేక ఏ ఒక్క అర్హులైన ఓటరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకూడదని కవ్వాల్ గ్రామ సర్పంచ్ సక్రు నాయక్, ఉప సర్పంచ్ నల్ల తీగల విష్ణు పేర్కొన్నారు. ప్రస్తుతం ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బి ఎల్ ఓ లు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ప్రతి అర్హులైన ఓటరు నిర్ణీత గడువులోపు ఫారాలను పూర్తి చేసి సంబంధిత బి ఎల్ ఓ లకు అందజేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో వృద్ధులు, నిరక్షరాస్యులు, దివ్యాంగులు, ఒంటరిగా నివసించే వారు, ఫారాలు నింపే విధానం తెలియని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి అవసరమైన సహాయం అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు.ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు, విద్యావంతులు ముందుకు వచ్చి ప్రజలకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై సరైన అవగాహన కల్పించాలని కోరారు. ఫారాలు నింపడంలో సందేహాలు ఉన్నవారికి సహాయం చేయాలని, అయితే తుది సమాచారం కోసం తప్పనిసరిగా సంబంధిత బి ఎల్ ఓ లను సంప్రదించి వారి సూచనల మేరకే ఫారాలను పూర్తి చేయాలని సూచించారు. అపోహలు, అసత్య ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.ప్రతి వార్డులో వృద్ధులు, దివ్యాంగులు, నిరక్షరాస్యులు, ఒంటరి మహిళలు మరియు సహాయం అవసరమైన ప్రతి అర్హులైన ఓటరికి అండగా నిలిచి వారి ఓటు హక్కు కొనసాగేందుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.“ఇది రాజకీయ కార్యక్రమం కాదు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనది. అవగాహన లోపం వల్ల ఒక్క అర్హులైన ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడడం మనందరి బాధ్యత” అని సర్పంచ్ సక్రు నాయక్, ఉప సర్పంచ్ నల్ల తీగల విష్ణు మరియు 9వ వార్డు సభ్యులు సాయికుమార్, కాంగ్రెస్ నాయకులు షాకిర్ అలీ, పేర్కొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు





**మన దునియా, కమలాపూర్:**

కమలాపూర్ మండలం శనిగరం గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ,జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి 300 మంది విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ వంటి సంక్షేమ పథకాలను దూడ శ్రీకాంత్ గుర్తు చేశారు. ప్రజాసేవే వైఎస్సార్‌కు నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండి రాకేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రాజెక్టుల సాధన కోసం త్వరలో పాదయాత్ర: మాజీ మంత్రి హరీష్ రావు!

**మన దునియా,హైదరాబాద్:జులై 08**



తెలంగాణలోని ప్రాజెక్టుల సాధన కోసం త్వరలో పాద యాత్రను చేపట్టేందు కు సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. నా వెంట వచ్చేవాళ్ళు సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి పిలుపు నిచ్చారు.సంగారెడ్డి ప్రాంత ప్రజల ప్రయోజనాల కోసం త్వరలోనే తాను సంగమేశ్వర-బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టు ను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ భారీ పాదయాత్ర చేపడతానని మాజీ మంత్రి హరీష్ రావు ప్రకటించారు.బుధవారం ఆదోలు లోని లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత రెండేళ్లుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు ఇవ్వకుండా పెండింగ్ లో పెట్టారని, ఇలా పథకాలు అమలు చేయకుండా ఇందిరమ్మ పేరును కాంగ్రెస్ నాయకులే చెడగొడుతున్నారని విమర్శించారు.రేపు భూమి బద్దలైనా, రేవంత్ రెడ్డి తలకిందు లుగా తపస్సు చేసినా, ఆఖరికి భూకంపం వచ్చినా సరే.. తెలంగాణలో మళ్లీ వచ్చేది కచ్చితంగా బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విచ్చలవిడి గా అవినీతి జరుగు తోందని ఆరోపిస్తూ.. ప్రభుత్వ గురుకుల పాఠశాలల టెండర్లలో ముగ్గురు కాంగ్రెస్ మంత్రులు కలిసి భారీ స్కామ్‌కు పాల్పడ్డారని హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు.

# గల్ఫ్ అసోసియేషన్ చొరవతో దుబాయ్ నుంచి స్వగ్రామానికి మహేష్ మృతదేహం

- గల్ఫ్ కార్మిక కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; జూలై 08:**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రెండ్లగూడ గ్రామానికి చెందిన మంత్రి మహేష్ ఇటీవల యూఏఈలోని దుబాయ్‌లో అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మగ్గిడి తిరుపతిని సంప్రదించారు. దీనికి స్పందించిన మగ్గిడి తిరుపతి, మహేష్ పనిచేస్తున్న కంపెనీ యాజమాన్యంతో పాటు దుబాయ్‌లోని భారత కాన్సులేట్, దుబాయ్ పోలీసు అధికారులతో సమన్వయం చేసి అవసరమైన అన్ని అధికారిక ప్రక్రియలను పూర్తి చేయించారు. దుబాయ్‌లో నివసిస్తున్న మంత్రి విజయ్ సహకారంతో మహేష్ మృతదేహాన్ని భారతదేశానికి తరలించే ఏర్పాట్లు చేశారు.హైదరాబాద్ విమానాశ్రయం నుంచి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎన్ఆర్ఐ సెల్ కమిటీ వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డిని సంప్రదించగా, ఆయన ఉచిత అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు మగ్గిడి తిరుపతి తెలిపారు.మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడంలో సహకరించిన గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మగ్గిడి తిరుపతి, గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ మహేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మహేష్ మృతదేహానికి నివాళులర్పించిన కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, గల్ఫ్ కార్మికులు గల్ఫ్ దేశాల్లో మరణిస్తున్న కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి వెంటనే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ కార్మికులు, గ్రామ సర్పంచ్, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొని మహేష్‌కు ఘనంగా నివాళులర్పించారు.

# మెడకు బొడ్డు తాడు చుట్టుకున్నా.. 108 సిబ్బంది చాకచక్యంతో అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం

**ఖానాపూర్ ఆర్సి మన దునియా, జన్నారం;జూలై 8:**




సమయస్ఫూర్తి, నైపుణ్యం, అప్రమత్తతతో 108 అంబులెన్స్ సిబ్బంది మరోసారి ఇద్దరి ప్రాణాలను సురక్షితంగా కాపాడారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ధర్మారం గ్రామానికి చెందిన అర్కా సోము బాయి (28), భీమ్ రావు భార్యకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.వెంటనే స్పందించిన 108 అంబులెన్స్ సిబ్బంది గర్భిణిని జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రసవ వేదనలు తీవ్రమయ్యాయి. దీంతో అత్యవసర వైద్య సిబ్బంది (ఈ ఎం టి) రమేష్ అంబులెన్స్‌లోనే ప్రసవం నిర్వహించారు.ప్రసవ సమయంలో నవజాత శిశువు మెడకు బొడ్డు తాడు చుట్టుకుని ఉండటాన్ని గుర్తించిన రమేష్, అత్యంత చాకచక్యంగా బొడ్డు తాడును తొలగించి మగ శిశువుకు సురక్షితంగా జన్మనిచ్చారు. అనంతరం తల్లి, శిశువును జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి)కు తరలించి వైద్యుల పర్యవేక్షణలో చేర్పించారు.ప్రస్తుతం తల్లి, మగ శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సేవలో 108 అంబులెన్స్ ఈ ఎం టి రమేష్, పైలట్ గంగాధర్ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించి మరోసారి 108 అత్యవసర సేవలపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## ఫిర్యాదుదారుడికి న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించండి: వరంగల్ పోలీస్ కమిషనర్!



**మన దునియా,వరంగల్ జిల్లా:జులై 08**

పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు పై పోలీస్ అధికారులు, సిబ్బంది,వెంటనే స్పందించి ప్రజలకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్, శ్వేత, ఐపీఎస్ ఆదేశించారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని భరోసాని కలిగించాలని,ఆమె సూచించారు. బుధవారం వెస్ట్‌జోన్ పరిధిలోని స్టేషన్ ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం సందర్శించారు. బుధవారం ఉదయం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్,పూల మొక్కను అంద జేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు, స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను పరిశీలించడంతో పాటు, స్టేషన్ పరిధిలో తరుచు జరిగే నేరాలు, స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రస్తుత గ్రామాల్లో స్థితిగతులు, స్టేషన్ నిర్వహణ, పోలీస్ కమిషనర్ స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ వేణును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడు తూ ప్రజల కోసం పనిచేస్తున్నామని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని తో మర్యాదపూర్వకం గా వ్యవహరించాలని, ఆమె సూచించారు. స్వీకరించిన ప్రతి ఫిర్యాదుకు ఫిర్యాదు దారునికి రశీదు అందజేయాలని, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను పోలీస్ స్టేషన్ ఎక్కువ సేపు వేసి వుండే పరిస్థితి రాకుండా స్టేషన్ అధికారులు, సిబ్బంది చూడాలని. ముఖ్యంగా రాత్రి సమయాల్లో వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.

## గవర్నర్ పర్యటనకు శాఖల సమన్వయం కీలకం

**ఏర్పాట్లపై ఉన్నతాధికారుల సమీక్ష**


**మన దునియా,వరంగల్:జులై 08**





రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల గురువారం హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులు బుధవారం సమీక్ష నిర్వహించారు. హనుమకొండ సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం (ఐడీఓసీ)లో జరిగిన సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పాల్గొన్నారు. గవర్నర్ పర్యటన షెడ్యూల్‌ను శాఖలవారీగా పరిశీలించిన అధికారులు భద్రత, ప్రోటోకాల్, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్, తాగునీటి సరఫరా, పార్కింగ్, మీడియా నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.గవర్నర్ ఉదయం ఎన్ఐటీ వరంగల్‌కు చేరుకుని, అనంతరం హనుమకొండ సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో నిర్వహించే 'నషా ముక్త్ భారత్' ర్యాలీకి జెండా ఊపి ప్రారంభిస్తారు. తర్వాత స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన ఉత్పత్తుల స్టాళ్లను సందర్శించి వారితో ముఖాముఖి నిర్వహిస్తారు.అనంతరం హనుమకొండ, వరంగల్ జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని తెలుసుకుంటారు. మధ్యాహ్నం హనుమకొండలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీని సందర్శించి సేవలను పరిశీలిస్తారు. ఆ తర్వాత పెద్దమ్మగడ్డలోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (బాలికల కళాశాల)ను సందర్శించి విద్యార్థినులతో మమేకమవుతారు.సాయంత్రం వరంగల్‌లోని శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హైదరాబాద్‌కు బయలుదేరుతారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గవర్నర్ పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి అధికారి తనకు అప్పగించిన బాధ్యతలను సమయపాలనతో నిర్వర్తించాలని, భద్రతా ఏర్పాట్లలో రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యటన విజయవంతం అయ్యేలా అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న, వరంగల్ డీసీపీ ధారా కవిత, అదనపు కలెక్టర్లు ఎన్. రవి, సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్‌తో పాటు పోలీసు, రెవెన్యూ, జీడబ్ల్యూఎంసీ, గిరిజన సంక్షేమ, వైద్యారోగ్య, రవాణా, ఆర్‌అండ్‌బీ, విద్యుత్, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం దిశగా నాల్సా అడుగులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:

రెండు వీడియోల రూపకల్ప స్పెషల్ లోక్ అదాలత్ గూర్చి మీడియా విశ్రుత ప్రచారం కల్పించాలి. విలేఖరుల సమావేశంలో నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి భారత లక్ష్మీ అవసరాల కోసం అప్పు తీసుకుని తమ బ్యాంక్ చెక్ ను పూచికత్తుగా ఇచ్చినవారు చెక్ బౌన్స్ కేసులను స్పెషల్ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవడానికి దృష్టి సారించాలని నిజామాబాద్ జిల్లా ప్రధాన అవసరాల కోసం అప్పు తీసుకుని తమ బ్యాంక్ చెక్ ను పూచికత్తుగా ఇచ్చినవారు చెక్ బౌన్స్ కేసులను స్పెషల్ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవడానికి దృష్టి సారించాలని నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ జీవిఎన్ భారత లక్ష్మీ అన్నారు. న్యాయస్థానాలలో విచారణ దశలో ఉన్న చెక్ బౌన్స్ కేసులను వేగవంతంగా పరిష్కరించే దిశగా జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ నాల్సా అడుగులు వేస్తున్నదని ఆ అడుగుల వెంట కక్షిదారుల అడుగులు పడాలని ఆకాక్షించారు. జులై 18 న చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కోసమే స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్న నేపథ్యంలో బుధవారం జిల్లా కోర్టు సముదాయంలోని తన ఛాంబర్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఒక నిమిషం పన్నెండు సెకండ్ల నిడివి గల ఒక తెలుగు వీడియో, నలభై సెకండ్ల నిడివి గల మరొక ఇంగ్లీష్ వీడియో లను స్పెషల్ లోక్ అదాలత్ కోసం నాల్సా రూపకల్పన చేసిందని దానిని ప్రజా సమూహాలలోకి తీసుకువెళుతున్నామని ఆమె సమూహాలలోకి తీసుకువెళు తున్నామని ఆమె తెలిపారు. స్పెషల్ లోక్ అదాలత్ గూర్చి మెయిన్ స్ట్రీమ్ మీడియా, డిజిటల్ మీడియా, సోషల్ మీడియా విశ్రుత ప్రచారం కల్పించాలని కోరారు. చెక్ బౌన్స్ కేసులలో అప్పు తీసుకున్నవారు కోర్టు వాయిదాలకు రాకపోవడంతో వారిపైన 391 నాన్ బెయిలెబుల్ అరెస్ట్ వారంట్లు ఉన్నాయని తెలిపారు. సమస్య ఉంటుంది సమస్య వెనుక పరిష్కారం ఉంటుందని పరిష్కరించుకోవడంలోనే తెలివితేటలు ప్రదర్శించాలని అన్నారు. చెక్ బౌన్స్ కేసంటేనే డబ్బుతో ముడిపడి ఉంటుందని ముడిని విప్పుకునే నేర్పరితనం ఫిర్యాదుదారులలో, ముద్దాయిలలో ఉండాలని ఆమె పేర్కొన్నారు. పట్టువిడుపులు ఉంటే పరిష్కారం కానిదేముందని జిల్లాజడ్జి భారత లక్ష్మీ గుర్తు చేస్తూ చెక్ బౌన్స్ కేసులలో ఉన్న ఇరుపక్షాలు పట్టుదలకు పోకుండా స్పెషల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డబ్బులు సర్దుబాటు చేసుకోలేని వారు జులై 18 న వీలుకాకుంటే, నవంబర్ 21 న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో తమ చెక్ బౌన్స్ కేసులను రాజీపద్ధతిన పరిష్కారం చేసుకోవడానికి సంసిద్ధులుగా ఉండాలని అన్నారు. ఆర్థిక వ్యవహారాలు అనర్థాలకు దారి తీయరాదనే సంకల్పబలంతో ఉండాలని అన్నారు. ఆర్థిక వ్యవహారాలు అనర్థాలకు దారి తీయరాదనే సంకల్పబలంతో నాల్సా స్పెషల్ లోక్ అదాలత్ సంకల్పం తీసుకున్నదని ఆమె వివరించారు.

# బోధన్ డివిజన్లో నేరాల నియంత్రణపై పోలీస్ కమిషనర్ సమీక్ష





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

బోధన్, రాబోయే పండుగల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని, నేరాల నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్లో బుధవారం పెండింగ్ కేసుల పురోగతిపై బోధన్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో బోధన్ ఏసీపీ, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, హెచ్ హెచ్ ఓ,, ఎస్ఐలు, ఇతర కారులు సమావేశంలో హాజరయ్యారు. అధికారులు హాజరయ్యారు. సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు పండుగల సమయంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, 24 గంటల పాటు వాహనాల తనిఖీలు నిర్వహించాలని సూచించారు. తనిఖీల్లో సిబ్బంది అలసత్వం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు. బోధన్ డివిజన్ పరిధిలో నమోదైన హత్యలు, హత్యాయత్నాలు, చోరీలు, మహిళలపై నేరాలు, సైబర్ మోసాలు, డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, పేకాట, గుట్కా అక్రమ వ్యాపారాలకు సంబంధించిన కేసుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్థులు, బెయిల్పై విడుదలైన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారాను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, హనాల తనిఖీలను కట్టుదిట్టం చేయాలని గంజాయి అక్రమ రవాణా, పకాట, గుట్కా అక్రమ వ్యాపారాలకు సంబంధించిన కేసుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్ కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్థులు, బెయిల్పై విడుదలైన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారాను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. మహారాష్ట్ర సరిహద్దుకు అనుకుని ఉన్న బోధన్ సబ్డివిజన్లో అంతర్రాష్ట్ర నిఘా వ్యవస్థను బలోపేతం చేసి, పొరుగు రాష్ట్ర పోలీసులతో సమన్వయం పెంచాలని కమిషనర్ సూచించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొంటూ, షీ టీమ్స్, ఈగల్ టీమ్స్, చీతా ఫోర్స్ మరింత సమర్ధవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని తెలిపారుసైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆన్లైన్ మోసాలరోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, రోడ్లకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించడం, రోడ్డు ఇంజినీరింగ్ లోపాలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసి సరిచేయాలని తెలిపారు. అదే విధంగా ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, త్రిబుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజల్లో రోడ్డు భద్రతా నిబంధనలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, సీసీఆర్బీ ఏసీపీ, గురునాయుడు, సీసీఆర్బీ ఇన్స్పెక్టర్ ఆర్. అంజయ్యతో పాటు బోధన్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు వర్ని ఎస్ఐ వంశీకృష్ణ, బోధన్ ఎస్ఐ రాజశేఖర్, సీఐ, కృష్ణ,, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.




# గోల్స్ కింగ్ వీడ్కోలు.. పోర్చుగల్ ఫుట్‌బాల్‌లో రొనాల్డో శకం సమాప్తం



ఒక శకం ముగిసింది. 23 ఏళ్లుగా ఒక దేశపు ఆశలను తన భుజాలపై మోసిన ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికాడు. మంగళవారం జరిగిన 2026 ఫిఫా ప్రపంచకప్ రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో స్పెయిన్‌తో జరిగిన మ్యాచ్‌లో పోర్చుగల్ ఓటమి చెందడంతో రొనాల్డో అద్భుతమైన ప్రపంచకప్ ప్రస్థానం ముగిసింది. ఆరు ప్రపంచకప్‌లు, ఆరు యూరో ఛాంపియన్‌షిప్‌లు, దాదాపు రెండు దశాబ్దాల కెప్టెన్సీతో సాగిన ఈ అసాధారణ ప్రయాణానికి ఫుట్‌బాల్ ప్రపంచం మొత్తం సెల్యూట్ చేస్తోంది.రొనాల్డో తన అంతర్జాతీయ కెరీర్‌ను 2003 ఆగస్టు 20న, 18 ఏళ్ల వయసులో కజకిస్థాన్‌పై ఆడిన మ్యాచ్‌తో ప్రారంభించాడు. యూరో 2004లో గ్రీస్‌పై తన తొలి అంతర్జాతీయ గోల్‌తో ప్రపంచం దృష్టిని ఆకర్షించాడు. నాయకత్వ లక్షణాలను ముందుగానే గుర్తించిన మేనేజ్‌మెంట్, యూరో 2008 నాటికి అతడిని జట్టు కెప్టెన్‌గా నియమించింది. అప్పటి నుంచి దాదాపు 18 సంవత్సరాల పాటు ఆ బాధ్యతను ఎంతో గౌరవంగా నిర్వర్తించాడు.ఈ సుదీర్ఘ ప్రయాణంలో రొనాల్డో ఫుట్‌బాల్ రికార్డు పుస్తకాలను తిరగరాశాడు. 2014లో పౌలెటా (47 గోల్స్)ను అధిగమించి పోర్చుగల్ తరఫున ఆల్-టైమ్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 2021లో ఇరాన్ దిగ్గజం అలీ దాయీని దాటి పురుషుల అంతర్జాతీయ ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడు. జూన్ 2023 నాటికి 200 అంతర్జాతీయ మ్యాచ్‌ల మైలురాయిని దాటినా, అతని విజయదాహం ఏమాత్రం తగ్గలేదు.ప్రస్తుత ప్రపంచకప్‌లో ఉజ్బెకిస్థాన్‌పై గోల్ చేసి, ఆరు వేర్వేరు ప్రపంచకప్‌లలో గోల్ చేసిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. తన ప్రపంచకప్ కెరీర్‌ను మొత్తం 11 గోల్స్‌తో ముగించాడు. తద్వారా పోర్చుగల్ దిగ్గజం యూసెబియో (9 గోల్స్) రికార్డును అధిగమించాడు. 2006, 2010, 2014, 2018, 2022, 2026 ప్రపంచకప్‌లతో పాటు ఆరు యూరోపియన్ ఛాంపియన్‌షిప్‌లలో ఆడిన ఏకైక ఆటగాడిగా రొనాల్డో రికార్డుల్లో నిలిచాడు. పోర్చుగల్ తరఫున 233 మ్యాచ్‌లలో 146 గోల్స్ చేసి ప్రపంచ రికార్డులతో తన కెరీర్‌ను ముగించాడు.అతని కెరీర్‌లో యూరోపియన్ ఛాంపియన్‌షిప్‌ది ఒక ప్రత్యేక అధ్యాయం. యూరో ఫైనల్స్‌లో 14 గోల్స్‌తో ఆల్-టైమ్ టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. 2016లో అతని కెప్టెన్సీలోనే పోర్చుగల్ తమ మొట్టమొదటి మేజర్ అంతర్జాతీయ ట్రోఫీని గెలుచుకుంది. అలాగే, 2019, 2025లలో పోర్చుగల్ యూఈఎఫ్ఏ నేషన్స్ లీగ్ గెలవడంలోనూ రొనాల్డో కీలక పాత్ర పోషించాడు. ఈ రెండు టోర్నమెంట్లలోనూ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇన్ని ఘనతలు, రికార్డులు, ట్రోఫీలు సాధించినా... ఫుట్‌బాల్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఫిఫా ప్రపంచకప్ ట్రోఫీ మాత్రం అతనికి అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. యూరో, నేషన్స్ లీగ్ టైటిళ్లు సాధించినా, ప్రపంచకప్ కల నెరవేరకుండానే ఈ ఫుట్‌బాల్ యోధుడు అంతర్జాతీయ ఆటకు వీడ్కోలు పలికాడు.

# మళ్లీ అదే తప్పు చేస్తున్నారు: సెలెక్టర్ల తీరుపై మహ్మద్ కైఫ్ అసంతృప్తి



**సంజు శాంసన్‌ను పక్కన పెట్టేసిన సెలెక్టర్లు**

**టీ20 ప్రపంచ కప్‌లో చేసిన తప్పునే మళ్లీ చేస్తున్నారన్న కైఫ్**

**శాంసన్ వంటి అనుభవజ్ఞుడిని పక్కన పెట్టడం సరైన నిర్ణయం కాదని వ్యాఖ్య**

టీ20 ప్రపంచ కప్ తర్వాత భారత జట్టు వరుస వైఫల్యాలతో గెలుపు రుచి చూడలేకపోతోంది. ఐర్లాండ్‌తో సిరీస్ ఓటమి, ఇంగ్లండ్‌తో తొలి మ్యాచ్ రద్దు కాగా, రెండో టీ20లోనూ టీమిండియా 4 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ క్రమంలో, ఐర్లాండ్ పర్యటన నుంచి పేలవ ప్రదర్శన కనబరుస్తున్న స్టార్ ఓపెనర్ సంజు శాంసన్‌ను రెండో టీ20తో పాటు త్వరలో జరగబోయే జింబాబ్వే పర్యటన నుంచి కూడా తప్పించడం అభిమానుల్లో తీవ్ర చర్చకు దారితీసింది. శాంసన్ స్థానంలో యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి జట్టులో అవకాశం కల్పించారు.సంజు శాంసన్ తొలగింపుపై టీమిండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ స్పందిస్తూ సెలెక్టర్ల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. గత టీ20 ప్రపంచ కప్‌లో చేసిన తప్పునే మేనేజ్‌మెంట్ మళ్లీ పునరావృతం చేస్తోందని విమర్శించాడు. టాపార్డర్‌లో అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ ఇద్దరూ ఎడమచేతి వాటం బ్యాటర్లే కావడం వల్ల ప్రత్యర్థులు ఆఫ్ స్పిన్నర్లను దించి వికెట్లు తీసే ప్రమాదం ఉందన్నాడు. దీర్ఘకాలిక ప్రణాళికల్లో భాగంగా టాపార్డర్‌లో తప్పనిసరిగా రైట్, లెఫ్ట్ హ్యాండ్ కాంబినేషన్ ఉండాలని, శాంసన్ వంటి అనుభవజ్ఞుడిని పక్కన పెట్టడం సరైన నిర్ణయం కాదని కైఫ్ అభిప్రాయపడ్డాడు.ఇదిలా ఉండగా, ఇప్పటికే ఇంగ్లండ్ 1-0 ఆధిక్యంలో ఉన్న నేపథ్యంలో, నేడు నాటింగ్‌హామ్ వేదికగా జరగనున్న మూడో టీ20లో విజయం సాధించి సిరీస్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలని టీమిండియా పట్టుదలతో ఉంది. అరంగేట్రం మ్యాచ్‌లో 14 పరుగులకే ఔటైన యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఈ కీలక మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడాలని అభిమానులు ఆశిస్తున్నారు.

# ఆఫ్ఘన్ క్రికెట్‌లో విషాదం.. భారత్‌లో చికిత్స పొందుతూ మాజీ పేసర్ షాపూర్ జద్రాన్ మృతి

**అరుదైన వ్యాధితో బాధపడుతూ ఢిల్లీ ఆసుపత్రిలో కన్నుమూత**

**ఆఫ్ఘన్ క్రికెట్ చరిత్రలో అతడి సేవలు మరువలేనివన్న ఏసీబీ**

**షాపూర్ మృతి పట్ల సంతాపం ప్రకటించిన ఆఫ్ఘన్ క్రికెట్ బోర్డు**

**జద్రాన్ ను ఆదుకునేందుకు యత్నించిన రషీద్ ఖాన్, ఇతర క్రికెటర్లు**

ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ఆ దేశ మాజీ ఫాస్ట్ బౌలర్ షాపూర్ జద్రాన్ (38) కన్నుమూశాడు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న జద్రాన్, ఢిల్లీలో చికిత్స పొందుతూ నేడు తుదిశ్వాస విడిచాడు. రేపు తన 39వ పుట్టినరోజు జరుపుకోవాల్సి ఉండగా, ఒక్కరోజు ముందే అతడు ఈ లోకాన్ని వీడటం ఆఫ్ఘన్ క్రికెట్ సమాజాన్ని శోకసంద్రంలో ముంచింది. ఈ విషయాన్ని ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ) అధికారికంగా ధ్రువీకరించింది.షాపూర్ జద్రాన్, స్టేజ్ ఫోర్ హెమోఫాగోసిటిక్ లింఫోహిస్టియోసైటోసిస్ (హెచ్ఎల్‌హెచ్) అనే అరుదైన, ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ వ్యాధి శరీరంలో తీవ్రమైన ఇన్‌ఫ్లమేషన్‌కు కారణమవుతుంది, దీనివల్ల ఎముకల మజ్జ, కాలేయం, ప్లీహం వంటి కీలక అవయవాలు దెబ్బతింటాయి. గతేడాది అక్టోబర్‌లో అతని ఆరోగ్యం క్షీణించడంతో మెరుగైన చికిత్స కోసం భారత్‌కు వెళ్లాలని వైద్యులు సూచించారు. దీంతో ఆఫ్ఘన్ స్టార్ క్రికెటర్ రషీద్ ఖాన్, ఏసీబీ ఛైర్మన్ మీర్వైస్ అష్రఫ్ ప్రత్యేక చొరవ తీసుకుని అతని వీసా ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ ఏడాది జనవరి 18న జద్రాన్ న్యూఢిల్లీలోని ఓ ఆసుపత్రిలో చేరాడు. అప్పటి నుంచి అతనికి చికిత్స కొనసాగుతోంది. మే నెల నుంచి ఐసీయూలోనే ఉన్నాడు.జద్రాన్ చికిత్స సమయంలో ఆఫ్ఘన్ క్రికెట్ సమాజం జద్రాన్ కు అండగా నిలిచింది. మాజీ కెప్టెన్ అస్గర్ అఫ్ఘన్, దుబాయ్ నుంచి ఢిల్లీకి పలుమార్లు ప్రయాణించి జద్రాన్‌కు ధైర్యం చెప్పాడు. రషీద్ ఖాన్‌తో పాటు పలువురు ఆఫ్ఘన్ క్రికెటర్లు ఎప్పటికప్పుడు అతని కుటుంబ సభ్యులు, వైద్యులతో మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. చికిత్స ప్రారంభంలో అతని ఆరోగ్యం కాస్త మెరుగుపడినప్పటికీ, తరచూ ఇన్‌ఫెక్షన్లు సోకడం, డెంగ్యూ, రక్తంలో ఎర్ర రక్త కణాల సంఖ్య గణనీయంగా పడిపోవడంతో పరిస్థితి మళ్లీ విషమించి, చివరికి మరణానికి దారితీసింది.

ఏసీబీ తీవ్ర దిగ్భ్రాంతి

షాపూర్ జద్రాన్ మృతిపై ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ బోర్డు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. "ఆఫ్ఘన్ క్రికెట్‌కు షాపూర్ గౌరవం, ధైర్యంతో గర్వించేలా సేవలందించాడు. అతను అందించిన సేవలు, సాధించిన విజయాలు ఆఫ్ఘన్ క్రికెట్ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతాయి. మైదానం బయట కూడా షాపూర్ ఎంతో మంది యువ క్రికెటర్లకు స్ఫూర్తిగా నిలిచాడు. అతడి పోరాట స్ఫూర్తి, పట్టుదల, ఆటపై ఉన్న ప్రేమ ఎందరికో ఆశను ఇచ్చాయి. ఆఫ్ఘన్ క్రికెట్ భవిష్యత్తుపై నమ్మకం కలిగించి, పెద్ద కలలు కనేలా ఒక తరాన్ని ప్రోత్సహించాయి" అని ఏసీబీ తమ ప్రకటనలో పేర్కొంది. అతని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, మాజీ సహచరులకు, యావత్ ఆఫ్ఘన్ క్రికెట్ సమాజానికి ఏసీబీ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. జద్రాన్ 2009 నుంచి 2020 మధ్య ఆఫ్ఘనిస్థాన్ తరఫున 44 వన్డేలు, 36 టీ20 మ్యాచ్‌లు ఆడాడు.



# నా పేరుతో ఫేక్ స్టేట్‌మెంట్.. ఆ వార్తలను నమ్మొద్దు: సూర్యకుమార్ యాదవ్

భారత టీ20 మాజీ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, తన పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ ఫేక్ స్టేట్‌మెంట్‌పై స్పందించాడు. ఆ వ్యాఖ్యలు తాను చేయలేదని, అలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని అభిమానులకు, నెటిజన్లకు విజ్ఞప్తి చేశాడు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతా ద్వారా ఒక ప్రకటన విడుదల చేశాడు.టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత సూర్యకుమార్‌ను కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించి, అతని స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను నియమించిన సంగతి తెలిసిందే. అంతేగాక ఇంగ్లండ్ పర్యటన, ఆసియన్ గేమ్స్ జట్లలో కూడా అతనికి చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో తనకు సరైన గౌరవం ఇవ్వలేదని, భవిష్యత్తుపై బీసీసీఐ నుంచి ఎలాంటి స్పష్టత రాలేదని సూర్యకుమార్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లుగా ఓ తప్పుడు ప్రకటన సోషల్ మీడియాలో ప్రచారంలోకి వచ్చింది.ఈ వివాదంపై సూర్యకుమార్ స్పందిస్తూ.. "నా పేరుతో ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ అవుతున్న ఒక స్టేట్‌మెంట్‌ను నేను గమనించాను. నేను అలాంటి వ్యాఖ్యలు చేయలేదని, వాటికి ఎలాంటి అధికారం ఇవ్వలేదని స్పష్టం చేయాలనుకుంటున్నాను. దయచేసి ధ్రువీకరించని సమాచారాన్ని నమ్మవద్దు, షేర్ చేయవద్దు" అని తన పోస్ట్‌లో పేర్కొన్నాడు.ఈ వివాదానికి ముగింపు పలకాలని భావిస్తూ, టీమిండియాకు తన పూర్తి మద్దతును ప్రకటించాడు. "జట్టు విజయం పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నాను. వారికి ఎల్లప్పుడూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మన కుర్రాళ్లు అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నారని నాకు తెలుసు. వారికి నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది. నాపై తప్పుడు ఆరోపణల కంటే భారత క్రికెట్, నా సహచరులు, ఆటకు నేను ఇచ్చే మద్దతే బలంగా మాట్లాడుతుంది" అని సూర్యకుమార్ వివరించాడు. ఇదే సందర్భంగా 15 ఏళ్ల 99 రోజుల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేసి చరిత్ర సృష్టించిన యువ కెరటం వైభవ్ సూర్యవంశీపై సూర్యకుమార్ ప్రత్యేక ప్రశంసలు కురిపించాడు. "వైభవ్, నువ్వు ఒక అద్భుతమైన ప్రయాణం ప్రారంభంలో ఉన్నావు. ప్రతి క్షణాన్ని ఆస్వాదించు, దేశం గర్వపడేలా చేయాలి" అని అతనికి శుభాకాంక్షలు తెలిపాడు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## వేగం అందుకున్న వెంకీ-అనిల్ సినిమా.. సెట్స్‌లోకి వెంకటేశ్



వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ కలిసి నటిస్తున్న కొత్త సినిమా షూటింగ్ వేగం అందుకుంది. దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కీలక షెడ్యూల్ ప్రారంభమైంది. దీంట్లో పాల్గొనేందుకు వెంకటేశ్ తాజాగా సెట్స్‌లో అడుగుపెట్టారు.ప్రస్తుతం ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌లో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఈ ఎపిసోడ్లలో వెంకటేశ్‌తో పాటు నందమూరి కల్యాణ్‌రామ్, కీర్తి సురేశ్, కృతి శెట్టి కూడా పాల్గొంటున్నారు. ఇటీవల కల్యాణ్‌రామ్ పుట్టినరోజును చిత్రబృందం సెట్స్‌లోనే జరుపుకొంది. అదే సందర్భంగా సినిమాలో ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసి, 2027 సంక్రాంతికి సినిమా విడుదల కానుందని ప్రకటించింది.ఇటీవల ఈ సినిమా పేరుతో నకిలీ కాస్టింగ్ కాల్ సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో నిర్మాతలు హెచ్చరిక జారీ చేశారు. అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా వచ్చే ప్రకటనలను మాత్రమే నమ్మాలని, వ్యక్తిగత వివరాలు లేదా డబ్బు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ ఇవ్వొద్దని స్పష్టం చేశారు.కొద్ది రోజుల క్రితమే ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ చిత్రంలో కీర్తి సురేశ్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.వెంకటేశ్‌తో అనిల్ రావిపూడికి ఇది ఐదో సినిమా. ఇప్పటికే 'ఎఫ్2', 'ఎఫ్3', 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వరప్రసాద్ గారు' వంటి విజయాల తర్వాత మరోసారి ఇద్దరూ చేతులు కలిపారు. కల్యాణ్‌రామ్‌తో అనిల్‌కు ఇది రెండో చిత్రం. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'పటాస్' మంచి విజయం సాధించింది. ఈ చిత్రాన్ని అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకునే కుటుంబ వినోద కథగా రూపొందిస్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. హాస్యం, భావోద్వేగాలు, వినోదానికి సమాన ప్రాధాన్యం ఉండేలా అనిల్ రావిపూడి తన శైలిలో సినిమాను తెరకెక్కిస్తున్నట్లు సమాచారం.

## ముఖాలు మారినా పద్ధతులు మారలేదు: 'అమ్మ'కు రేవతి, పద్మప్రియ రాజీనామా!

మలయాళ సినీ తారల సంఘం 'అమ్మ'లో సంక్షోభం మరింత ముదిరింది. జస్టిస్ హేమా కమిటీ నివేదిక వెలువడిన తర్వాత చెలరేగిన వివాదాల నేపథ్యంలో అప్పటి అధ్యక్షుడు మోహన్‌లాల్, ఆయన కార్యవర్గం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో 'అమ్మ'కు తొలి మహిళా అధ్యక్షురాలిగా రికార్డు సృష్టిస్తూ నటి శ్వేతా మీనన్ బాధ్యతలు చేపట్టారు. అయితే, తాజాగా జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆమె కమిటీపై కూడా పలు ఆరోపణలు రావడంతో శ్వేతా మీనన్‌తో పాటు మొత్తం కార్యవర్గం మూకుమ్మడిగా రాజీనామా చేసింది. ఈ తీవ్ర అనిశ్చితి మధ్య, పరిశ్రమలోని సీనియర్ నటీమణులు రేవతి, పద్మప్రియ సైతం 'అమ్మ' ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం మలయాళ చిత్రసీమలో సంచలనంగా మారింది.పని ప్రదేశాల్లో మహిళల భద్రత, సమాన వేతనాల కోసం పోరాడుతున్న 'విమెన్ ఇన్ సినిమా కలెక్టివ్' (ఔజజ) వ్యవస్థాపక సభ్యులుగా ఉన్న రేవతి, పద్మప్రియ ఈ నిర్ణయంపై ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు. సంస్థలో అధికారం చేతులు మారినప్పటికీ ప్రాధాన్యతలు మారలేదని, 'అమ్మ'లో ఇంకా పితృస్వామ్య ధోరణులు, అధికార రాజకీయాల ప్రభావం కొనసాగుతూనే ఉందని వారు ఆరోపించారు. తాము ఎన్నో దశాబ్దాలుగా ఈ రంగానికి సేవ చేశామని, భవిష్యత్తు మెరుగ్గా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. మలయాళ సినిమా ఎప్పటికీ తమదేనని, దాని కోసం పనిచేయడానికి ఎలాంటి సంస్థ సభ్యత్వాలు అవసరం లేదని వారు కుండబద్దలు కొట్టారు.ఈ సందర్భంగా వ్యవస్థ తీరుపై వారు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ సమయంలో సంస్థను వీడటం ఓటమి కాదని, తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకునే నిర్ణయమని పేర్కొన్నారు. గత పదేళ్లుగా మహిళలకు సురక్షితమైన పని వాతావరణం, సమాన హక్కుల కోసం తాము చేసిన డిమాండ్లకు కేవలం మౌనం, ఒంటరితనం మాత్రమే సమాధానాలుగా లభించాయని ఆవేదన వ్యక్తం చేశారు. హేమా కమిటీ నివేదిక తర్వాత ఇండస్ట్రీలో జరిగిన రాజీనామాలు నైతిక బాధ్యతతో కూడినవి కావని, కేవలం జవాబుదారీతనం నుంచి తప్పించుకునే ప్రయత్నాలు మాత్రమేనని మండిపడ్డారు. అధికారం తనను తాను రక్షించుకునేందుకు కొత్త మార్గాలు వెతుకుతుందని, ముఖాలు మారినా అసమానతల వ్యవస్థ అలాగే ఉందని విమర్శించారు. అయితే, రాబోయే తరాల మహిళలు ఈ పోరాటాలు చేయాల్సిన అవసరం లేని రోజు వస్తుందని తాము బలంగా నమ్ముతున్నట్లు రేవతి, పద్మప్రియ ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రపోజ్ చేసిన అబ్బాయికి రాఖీ కట్టా.. కానీ అతడు నాకే తిరిగిచ్చాడు: అంజలి

ప్రేమిస్తున్నానంటూ వెంటపడిన ఓ అబ్బాయికి రాఖీ కట్టి అన్నయ్యను చేసుకోబోతే.. అతడు వెంటనే దాన్ని తీసి తనకే తిరిగిచ్చాడంటూ తన స్కూల్ నాటి ఓ సరదా సంఘటనను గుర్తుచేసుకున్నారు నటి అంజలి. కెరీర్ ఆరంభం నుంచి తన వ్యక్తిగత జీవితంపై, ముఖ్యంగా ప్రేమ వ్యవహారాలపై వస్తున్న పుకార్లతో విసిగిపోయానని ఆమె అన్నారు. ప్రస్తుతం తన తమిళ చిత్రం 'మగుడం' (తెలుగులో మకుటం) ప్రమోషన్లలో బిజీగా ఉన్న అంజలి, ఓ ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు.కొంతకాలంగా పలువురు నటులతో తనకు సంబంధం ఉందంటూ వస్తున్న వార్తలపై అంజలి స్పందించారు. "ఈ పుకార్లు నన్ను చాలా బాధించాయి. నేను ఒకరి పేరు చెబితే, మీరు మరొకరి గురించి అడుగుతారు. అందుకే ఎవరి పేరు చెప్పదల్చుకోలేదు. ప్రస్తుతం నా జీవితంలో ఎవరూ లేరు" అని ఆమె స్పష్టం చేశారు. ప్రేమ, పెళ్లి వంటి విషయాలపై వస్తున్న వదంతులకు ఫుల్‌స్టాప్ పెట్టారు. గతంలో జరిగిన ఓ సంఘటనను పంచుకుంటూ, "స్కూల్లో ఓ అబ్బాయి పదేపదే ప్రపోజ్ చేస్తుంటే, అతనికి రాఖీ కట్టాను. కానీ వాడు వెంటనే దాన్ని తీసి నా చేతికే తిరిగి ఇచ్చేశాడు" అని నవ్వుతూ చెప్పారు. ప్రస్తుతం తాను సినిమాలపైనే పూర్తి దృష్టి సారించానని, 'మగుడం' సినిమా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నానని అంజలి తెలిపారు.






EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com